తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, జూన్ 17, 2025 | సంపుటి-1 సంచిక-187 పేజీలు-12
The Largest Readers Local Digital Daily



## మాజీ మంత్రి హరీష్‌రావుకు అస్వస్థత!

- బీఆర్ఎస్ భవన్ సమావేశంలో ఘటన
- సన్‌షైన్ ఆసుపత్రిలో చికిత్స

సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 16(సిరిన్యూస్) బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అస్వస్థతకు గురయ్యారు. సోమవారం బీఆర్ఎస్ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశం జరుగుతున్న సమయంలోనే హరీష్ రావు అస్వస్థతకు గురయ్యారు. హై ఫీవర్‌తో బాధపడుతున్న హరీష్ రావును వెంటనే సికింద్రాబాద్‌లోని సన్‌షైన్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. హరీష్‌రావు అస్వస్థతకు గురయ్యారనే వార్త తెలిసి ఉమ్మడి మెదక్ జిల్లాలోని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురయ్యారు. త్వరగా హరీష్‌రావు కోలుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరారు.



# ఏసీబీ ట్రాప్‌లో...
# నెక్ట్స్ ఎవరు!?

### అవినీతి అధికారులకు వణుకు పుట్టిస్తున్న ఏసీబీ

- ప్రభుత్వం చేతిలో అక్రమార్కుల చిట్టా ?
- సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక నజర్..
- ప్రభుత్వ శాఖల్లో అవినీతి తిమింగలాలు ఎందరో ?
- ఏసీబీ దాడులకు పట్టుబడింది కొందరే..
- ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన వారి సంగతేంటి ?
- అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి అధికారుల తంటాలు

అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) పేరు వింటేనే అవినీతిపరుల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం రేపుతున్నాయి... చిరుద్యోగులే కాదు పెద్దస్థాయిలో ఉన్న అధికారులను సైతం వదలడం లేదు... ఉన్నతాధికారి అయినా... సామాన్య ఉద్యోగి అయినా అవినీతికి పాల్పడితే అంతే సంగతులంటూ చేతల్లో చూపిస్తోంది...అవినీతి అధికారుల విషయంలో ఏసీబీ దూకుడుతో సరికొత్త గుబులు స్టార్ట్ అయింది. మూడు నెలల్లో నలుగురు అధికారులు ఏసీబీకి పట్టుబడడం చర్చనీయాంశంగా మారింది. వరుస ఘటనలతో జిల్లా అధికారుల్లో కలవరం మొదలైంది..దీంతో ఆయా శాఖల అధికారులు అప్రమత్తమవుతున్నారు.. అవినీతి దందాలతో కూడబెట్టిన అక్రమ ఆస్తులను ఎలా కాపాడుకోవాలో అర్థంగాని పరిస్థితి ఏర్పడింది... బినామీ పేర్లతో భూములు, లాకర్లలో అక్రమార్జన చేసిన అధికారుల చిట్టా ఏసీబీ అధికారుల చేతికి అందినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ఉమ్మడి జిల్లాలో అక్రమార్జనకు పాల్పడిన అవినీతి అధికారులు ఏ క్షణంలోనైనా తమ గుట్టు బయటపడుతుందేమో నన్న భయాందోళన మొదలైనట్లు సమాచారం. ఏసీబీ ట్రాప్‌లో నెక్ట్స్ ఎవరనేది ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది... ఏసీబీ అధికారుల వరుసదాడులపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం...

జి.పరంజ్యోతి
(ఉమ్మడి మెదక్ బ్యూరో-సిరి న్యూస్)

3

## ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇళ్లు!

- పేదలకు అందని గూడు
- ఏళ్ళ తరబడి ప్లాస్టిక్ టాపర్ల కిందనే బతుకులు
- గత ప్రభుత్వంలో మోసపోయాం..మళ్ళీ అదే తంతు
- గల్లీ లీడర్ల పెత్తనమే మాకు శాపమా ?
- ఎమ్మెల్యే మాట ఇచ్చినా..లిస్టులో పేరు గల్లంతు
- కలెక్టర్‌కు విన్నవించిన సత్తెమ్మ కన్నీటి వ్యధ

2






## సిరి ఎఫెక్ట్

## సర్కారు బడికి కదిలిన యంత్రాంగం

- దౌల్తాబాద్ బడి సమస్యలపై విచారణ
- స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్
- సమగ్ర విచారణ చేయాలని డీఈవోకు ఆదేశం
- పారిశుద్ధ్యం పనులు చేయించిన ఎంఈవో


3

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

- రూ.8 వేల లంచం డిమాండ్ చేసిన బుదేరా పంచాయతీ కార్యదర్శి
- ఏసీబీ అధికారులను సంప్రదించిన బాధితులు
- రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు
- అరెస్టు.. 14 రోజుల రిమాండ్

2





# ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇళ్లు!

- పేదలకు అందని గూడు
- ఏళ్ళ తరబడి ప్లాస్టిక్ టాపర్ల కిందనే బతుకులు
- గత ప్రభుత్వంలో మోసపో యాం..మళ్ళీ అదే తంతు
- గల్లీ లీడర్ల పెత్తనమే మాకు శాపమా ?
- ఎమ్మెల్యే మాట ఇచ్చినా.. లిస్టులో పేరు గల్లంతు
- కలెక్టర్‌కు విన్నవించిన సత్తెమ్మ కన్నీటి వ్యథ



**మెదక్ ప్రతినిధి, జూన్ 16(సిరి న్యూస్):** ఇందిరమ్మ రాజ్యం తెచ్చాం...పేదలకు గూడు కల్పిస్తామని పెద్దపెద్ద సార్లు ఒకటికి పదిసార్లు చెప్పిండ్రు..గూడులేనోళ్ళకు గూడు కల్పిస్తామంటే సంతోషపడ్డం...ఇన్నేళ్ళకు మా బతుకులకు ఇంత నీడ దొరికిందని సంబురపడ్డాం...కానీ అందరు తోడు దొంగలేనని తెలిసింది...ఏళ్ళ తరబడి గుడిసెలకు టాపర్లు కట్టుకొని మా బతుకులు వెళ్లదీస్తున్నం సారూ...గరీబోళ్ళను పక్కనబెట్టి...ఉన్నోళ్ళకే ఇండ్లనిస్తున్నరు...ఎమ్మెల్యే సారూ..మాట ఇచ్చిండు...అయినా లిస్టులో పేరు రాలే...మా బాధను పట్టించుకునేటోళ్ళు లేకుండా పోయిండ్రు..కలెక్టర్ సారూ...మాకు ఇళ్లు మంజూరు చేయుండ్రి.. అంటూ బాధితురాలు సత్తెమ్మ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముందు ఆవేదన వెల్లగక్కింది...వివరాల్లోకి వెళ్తే... సోమవారం నాడు మెదక్ కలెక్టరేటులోని నిర్వహించిన ప్రజావాణిలో హవేళి ఘనపూర్ మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన శంకూరి సత్తెమ్మ అనే నిరుపేద బాధితురాలు తాను నివసించడానికి ఇల్లు లేదని ప్రభుత్వం దయతలచి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. తాము నిలువ నిడలేక గుంజలు పాతుకొని ప్లాస్టిక్ టాపర్లు కట్టుకొని అదే పూరి గుడిసెలో జీవనం కొనసాస్తున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. గ్రామంలో కొందరు ఇండ్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇంటి జాబితాలో ఇండ్లు మంజూరు కాగా అసలే ఇల్లులేక గుడారంలో నివసించే తమ పేరు మొదటి లిస్టులో లేకపోవడంపై కన్నీరు మున్నీరు అయ్యారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే తమ పరిస్థితిని చూసి రెండు పడకగదుల ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చి మరిచిపోగా ప్రస్తుత ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కూడా తమ గ్రామానికి వచ్చినప్పుడు ఈసారి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాని వాగ్దానం చేసారని అయినా తన పేరు అర్హుల జాబితాలో లేకపోవడంతో ప్రజావాణిలో కలెక్టర్ ను ఆశ్రయించినట్లు తెలిపింది. అసలైన నిరుపేదలకు అంటే ప్రస్తుతం గుడిసెలో నివసించే వారికి మొట్టమొదటి ప్రాధాన్యత కల్పించి అసలు ఇల్లే లేని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికే మొదటి ప్రాధాన్యత కల్పించి లిస్టులో వారినే అర్హులుగా చేర్చాలని ముందునుండి అధికారులు సూచించినప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో రాజకీయ పార్టీలు జోక్యం చేసుకొని వారికి అనుకూలమైన వారికి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని దారి తప్పిస్తూ ముఖ్యమంత్రి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యం నీరుగారుస్తున్నారనే వాదం ప్రతి గ్రామంలో, పట్టణంలోని పలు వార్డుల్లో గుప్పుమంటుంది. ముఖ్యంగా అధికార పార్టీకి చెందిన కొందరు లోకల్ లీడర్ల ప్రమేయంతోనే అసలైన అర్హులకు అన్యాయం జరుగుతుందనే ఆరోపణలకు జీవం పోస్తున్నాయి. మొదటి నుండి ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కాంగ్రెసోల్లు రాజకీయం చేస్తున్నారనే ప్రతిపక్ష పార్టీల అభియోగాలకు ఆజ్యం పోస్తున్నాయి. జిల్లాలో కేవలం ఒక సత్తేమ్మకే కాదు చాలా మంది నిరుపేద కుటుంబాలు లోకల్ లీడర్ల స్వార్ధ రాజకీయాలకు బలైతున్నారనేది అక్షరాల నిజం. ఎమ్మెల్యే స్థాయి నాయకులు, సంబందించిన ప్రభుత్వ ఉన్నతాధికారులు అర్హుల ఎంపిక సక్రమంగా నిర్వహించి అసలైన అర్హులకు సత్వరమే న్యాయం చేస్తే ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ లక్ష్యం విజవంతం అవుతుందని జిల్లాలోని బాధితులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

- రూ. 8 వేల లంచం డిమాండ్ చేసిన బుదేరా పంచాయతీ కార్యదర్శి
- ఏసీబీ అధికారులను సంప్రదించిన బాధితులు
- రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు
- అరెస్టు.. 14 రోజుల రిమాండ్

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 16 (సిరి న్యూస్):** ఇంటి నెంబర్, వాటర్ సర్వీసింగ్షె డ్ ఏర్పాటు కోసం లంచం డిమాండ్ చేసిన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరా గ్రామ పంచాయతీ సెక్రెటరీని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బుదేరా గ్రామ పంచాయతీలో గ్రామానికి చెందిన వారు వాటర్ సర్వీసింగ్ షెడ్ నిర్మాణానికి పర్మిషన్, అదే విధంగా నూతన హౌస్ నంబర్ కేటాయింపు కోసం గ్రామ కార్యదర్శి పట్లోళ్ల నాగలక్ష్మి రూ.8వేలు లంచాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఏసీబీ అధికారులను సంప్రదించారు. కాగా సోమవారం బుదేరా లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ.8 వేల లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఆమెను అరెస్టు చేసిన ఏసీబీ అధికారులు నాంపల్లిలోని కోర్టులో ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా లంచం కావాలని అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు గానీ, 9440446106 వాట్సాప్ నెంబర్ కు ఫిర్యాదు. చేయాలని సూచించారు.



# సమస్యలపై వెంటనే స్పందించాలి

- తన వద్దకు వచ్చే ప్రతి ఫైల్ కు పూర్తి వివరాలు జత చేయాలి
- త్వరలో శాఖల వారిగా సమీక్ష
- ఏవైనా సమస్యలు తలెత్తుతే వెంటనే సమాచారం ఇవ్వాలి
- ఫోన్ లో ఎప్పుడు అందుబాటులో ఉంటాను
- శాఖల వారి సమీక్షకు అధికారులు పూర్తి తాజా సమాచారంతో నివేదికల సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య






**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 16 (సిరి న్యూస్) :** వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించి జిల్లాలో కలిస్తే సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరంమొట్టమొదటిసారిగా జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి తన వద్దకు పంపి ఫైల్స్ కు పూర్తి సమాచారంను జత చేసి ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న ఫైల్స్ ను పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలో తలెత్తి సమస్యలకు గురించి ఆయా శాఖల అధికారులు వెంటనే తనకు నేరుగా సమాచారం ఫోన్ ద్వారా గాని వాట్సాప్ కాల్ ద్వారా గాని ఇవ్వాలన్నారు. ఆయా శాఖలలో పెండింగ్ ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని ఈ కలెక్టర్ సూచించారు. త్వరలో వివిధ శాఖల వారీగా సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షకు అధికారులు పూర్తి సమాచారంతో నివేదికలు తయారు చేయాలని సూచించారు. నివేదికలలో తాజా సమాచారం కూడా అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు జిల్లాలో పర్యటనలకు వెళ్ళినప్పుడు ఆయా ప్రాంతాలకు సంబంధించిన పూర్తి సమాచారం వెంట అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులు స్పందించాలని సూచించారు. అధికారులు తమ వద్ద ఫైలు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్ర శేఖర్ , మాధురి, పద్మజరాణి పాల్గొన్నారు.




# ఏసీబీ ట్రాప్‌లో...
# నెక్ట్స్ ఎవరు!?

## అవినీతి అధికారులకు వణుకు పుట్టిస్తున్న ఏసీబీ

**అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) పేరు వింటేనే అవినీతిపరుల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం రేపుతున్నాయి... చిరుద్యోగులే కాదు పెద్దస్థాయిలో ఉన్న అధికారులను సైతం వదలడం లేదు... ఉన్నతాధికారి అయినా...సామాన్య ఉద్యోగి అయినా అవినీతికి పాల్పడితే అంతే సంగతులంటూ చేతల్లో చూపిస్తోంది...అవినీతి అధికారుల విషయంలో ఏసీబీ దూకుడుతో సరికొత్త గుబులు స్టార్ట్ అయింది. మూడు నెలల్లో నలుగురు అధికారులు ఏసీబీకి పట్టుబడడం చర్చనీయాంశంగా మారింది. వరుస ఘటనలతో జిల్లా అధికారుల్లో కలవరం మొదలైంది..దీంతో ఆయా శాఖల అధికారులు అప్రమత్తమవుతున్నారు. .అవినీతి దందాలతో కూడబెట్టిన అక్రమ ఆస్తులను ఎలా కాపాడుకోవాలో అర్థంగాని పరిస్థితి ఏర్పడింది...బినామీ పేర్లతో భూములు, లాకర్లలో అక్రమార్జన చేసిన అధికారుల చిట్టా ఏసీబీ అధికారుల చేతికి అందినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ఉమ్మడి జిల్లాలో అక్రమార్జనకు పాల్పడిన అవినీతి అధికారులు ఏ క్షణంలోనైనా తమ గుట్టు బయటపడుతుందేమో నన్న భయాందోళన మొదలైనట్లు సమాచారం. ఏసీబీ ట్రాప్‌లో నెక్ట్స్ ఎవరనేది ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది... ఏసీబీ అధికారుల వరుసదాడులపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం...**

జి.పరంజ్యోతి
(ఉమ్మడి మెదక్ బ్యూరో-సిరి న్యూస్)

- ప్రభుత్వం చేతిలో అక్రమార్కుల చిట్టా ?
- సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక నజర్..
- ప్రభుత్వ శాఖల్లో అవినీతి తిమింగలాలు ఎందరో ?
- ఏసీబీ దాడులకు పట్టుబడింది కొందరే..
- ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన వారి సంగతేంటి ?
- అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి అధికారుల తంటాలు

### సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక నజర్..?

రెవెన్యూ పరంగా సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ ఆదాయ వనరులు నిండుగా ఉంటాయన్న ఉద్దేశంతో ఎక్కువమంది ప్రభుత్వ అధికారులు సంగారెడ్డి ప్రభుత్వ శాఖలలో పనిచేయడానికి మెగ్గుచూపుతూ ఉంటారు. అదే సమయంలో ఏసీబీ అధికారులు సైతం ఇక్కడ పనిచేసి ఆదాయానికి మించి ఆస్తులున్న ప్రభుత్వ అధికారుల చిట్టా తయారు చేస్తున్నారని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అక్రమ ఆస్తులను కూడబెట్టుకున్న అధికారులు వివిధ శాఖల్లో కలిపి పెద్ద మొత్తంలో ఉన్నారని సమాచారం ప్రభుత్వానికి అందింది. వారి వివరాలన్నీ సేకరించి దగ్గర పెట్టుకున్నారు. వారిపైన ఎప్పుడైనా దాడులు జరపొచ్చని సమాచారం.

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అవినీతి అధికారులను టార్గెట్ చేస్తూ ఏసీబీ నిఘా పెంచడంతో అధికారుల్లో ఆందోళన కలుగుతోంది. ఏసీబీ అధికారుల వరుసదాడులు జరుగుతున్నట్లు ప్రచారం నెలకొనడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ, మున్సిపల్ శాఖ, పోలీసు శాఖ, రవాణా శాఖ, ఇరిగేషన్, విద్యుత్, పంచాయతీ శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులపై ఏసీబీ సోదాలు జరగడం, నలుగురు అధికారులు పట్టుబడ్డారు. దీంతో మిగితా శాఖ ఉద్యోగులు అప్రమత్తమవుతున్నారు. ప్రతిరోజు ఎక్కడ, ఏ ప్రాంతం, ఏ శాఖ నుంచి ఏసీబీ అధికారులకు ట్రాప్ అయినట్లు వినవలసి వస్తుందోనని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

### దొరికితేనే దొంగలు...

ఉమ్మడి మెదక్ జిల్లాలైన సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల ప్రభుత్వ శాఖలలో ఈ మధ్యకాలంలో అవినీతి ఎక్కువ ఉందని భావిస్తున్న శాఖల్లో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయితీ శాఖ, పోలీస్, రిజిస్ట్రేషన్, ఆర్టీఏ, పిసిబి, మైనింగ్, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అటవీ, హెల్త్, వ్యవసాయ శాఖలు ముందున్నయని చెబుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు అంటే నెలనెలా జీతాల మీద ఆధారపడి జీవిస్తారనే అభిప్రాయం ఉంది. కానీ, రూ.వందల కోట్ల ఆస్తులు లభ్యం కావడం చూసి ముక్కున వేలు వేసుకుంటున్నారు. దొరికితే దొంగ.. దొరక్కుంటే దొర అన్నట్టు ఉంది.. ఉమ్మడి మెదక్ జిల్లాలో అధికారులు పదేళ్లల్లో పలు ప్రాజెక్టులలో జరిగిన ఇతర పనుల్లో భారీగా డబ్బు సంపాదించుకున్నారనే ఆరోపణలు నిజమవుతున్నాయి. దొరికిన తిమింగళాలు కొన్నేనని.. దొరకాల్సినవి మరెన్నో ఉన్నాయని తెలుస్తోంది. ప్రభుత్వం మరింత సీరియస్ గా వ్యవహరించి ఏసీబీ దాడులు పెంచితే మరికొంత మంది అక్రమ ఆస్తులు బయటికి వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.




### ఏసీబీ వద్ద అక్రమార్కుల చిట్టా ?

ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అవినీతి అధికారుల చిట్టా ఏసీబీ చేతికి చిక్కిందని ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలో చాలా శాఖలో అవినీతి అధికారులు ఇష్టారీతిగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు సంగారెడ్డి జిల్లాపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. తాజాగా మునిపల్లి మండలం బుధేరా గ్రామ పంచాయతీ కార్యదర్శి సోమవారం రూ.8వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు. మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సంతోష్‌గౌడ్ రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అయితే హోంగార్డు వెనక అదే స్టేషన్‌లో పనిచేస్తున్న పై అధికారులు ఉన్నారు. రాజకీయ నాయకులు మధ్యవర్తిత్వంతో పూర్తిగా పోలీస్ స్టేషన్లు సెటిల్‌మెంట్లకు అడ్డాగా మారాయి. న్యాయం కోసం స్టేషన్‌కు వస్తే ఎంతో కొంత ముట్ట జెప్పనిదే పని కావడం లేదు. వ్యక్తిగత వివాదాలు, భూతగాదాల్లో తల దూర్చడం అందిన కాడికి దోసుకుంటున్నారు. అలాగే గుమ్మడిదలలో ఇరిగేషన్ శాఖ ఏఈ రవికుమార్ లంచం తీసుకుంటూ దొరికిపోయారు. ఎఫటీఎల్ పరిధిలో భూమి లేనట్లుగా ఎన్‌వోసీ ఇవ్వడానికి రూ.7 లక్షల లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అలాగే కొద్ది రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా కంది మండల పరిధిలోని ఆయుధ కర్మగారం (ఓడీఎఫ్) లో పనిచేస్తూ రిటైర్డ్ అయిన అధికారి ఇంట్లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ నెల 9వ తేదీ సోమవారం రాత్రి సీబీఐ అధికారులు ఓడిఎఫ్ లోనీ క్వార్టర్స్ లో నివాసముంటున్న గోపాల్ ఇంట్లో దాడులు జరిపారు. ఆయుధ కర్మాగారంలో స్టోర్స్ ఇన్చార్జిగా ఉద్యోగం చేస్తున్న గోపాల్ 2010-2024 వరకు అవినీతి, అక్రమ మార్గాల్లో రూ.2.17 కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టినట్లు అధికారులు ధ్రువీకరించారు. గోపాల్ కి సంబంధించిన సన్నిహితుల వద్ద మిగతా మూడు చోట్ల కూడా ఈ దాడులు చేయగా, మొత్తం 338 అక్రమ ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులు స్వాధీన పరుచుకున్నారు. జిల్లాలో వరుస దాడులతో ఇతర శాఖల అధికారుల్లో కలవరం మొదలైంది. దీంతో వారు సంపాదించిన అక్రమాస్తులను కాపాడుకునేందుకు అప్రమత్తం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.






సిరి ఎఫెక్ట్

# సర్కారు బడికి కదిలిన యంత్రాంగం

- దౌల్తాబాద్ బడి సమస్యలపై విచారణ
- స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్
- సమగ్ర విచారణ చేయాలని డీఈవోకు ఆదేశం
- పారిశుద్ధ్యం పనులు చేయించిన ఎంఈవో

**హత్నూర, జూన్ 16(సిరిన్యూస్)** హత్నూర మండలం దౌల్తాబాద్ సర్కారు బడికి విద్యాశాఖ అధికారులు కదిలారు. సోమవారం సిరి దినపత్రికలో సర్కారు బడి..సమస్యల ఒడి అనే శీర్షికన ప్రచురించిన కథనానికి సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తీవ్రంగా స్పందించారు. వెంటనే జిల్లా విద్యాధికారి వేంకటేశ్వర్లును సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ మేరకు డీఈవో హత్నూర మండల విద్యాధికారిని దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. దీంతో ఎంఈవో పాఠశాలకు వెళ్ళి పారిశుద్ధ్య పనులను చేయించారు. మరుగుదొడ్లతో పాటు సరియైన సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గత ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంలో మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభించిందన్నారు. అయితే నిధులు లేక నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడం జరిగింది. కాంట్రాక్టర్ నిధులు లేక పనులను మధ్యలోనే ఆపివేయడంతో కేవలం గోడల నిర్మాణం చేసి వదిలేసినట్లు తెలిపారు. బోరు సౌకర్యం ప్రస్తుతం అందుబాటులో లేదని, కేవలం ఒక మిషన్ భగీరథ నల్లా మాత్రమే ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలో సరైన నీటి సరఫరా సౌకర్యం లేక మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేదని, నూతన మరుగుదొడ్లు అసంపూర్తిగా ఉండడం, పాత మరుగుదొడ్లు నీటి సౌకర్యం లేక శిథిలావస్థకు చేరడంతో, పాఠశాల ఊరి బయట ఉండడం వల్ల ఆకతాయిలు, పాఠశాలలోని నల్లాలు సీసీ కెమెరాలు ధ్వంసం చేయడంతో, ప్రస్తుతం పాఠశాలలో ఏవి ఉపయోగంలో లేకుండా పోయాయి. ఈ అసౌకర్యాల వలన పూర్తిగా విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి నివేదిక సమర్పిస్తామని ఎంఈఓ తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి దౌల్తాబాద్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు.

# ప్రజావాణి ద్వారా సత్వర పరిష్కారం

- జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం
- జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట జిల్లా, జూన్ 16 (సిరి న్యూస్) :** ప్రజావాణి ద్వారా సత్వర పరిష్కారం ఉంటుందని జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. వివిధ శాఖల వారీగా మే నెల వరకు ఉన్న ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల వివరాలను తెలియజేస్తూ రేపు సాయంత్రం లోగా ఆయా పెండింగ్ దరఖాస్తుల వివరాలను, పెండింగ్ కు గల కారణాలను తెలియజేయాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల డిస్పోజల్ వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార వివరాలపై జిల్లా అధికారులతో సమీక్షిస్తానని, క్రితం వారం ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పూర్తి రిపోర్టుతో జిల్లా అధికారులు హాజరు కావాలని కోరారు. అత్యవసర పరిస్థితి ఉంటే మాత్రమే ప్రజావాణి రోజు జిల్లా అధికారులకు సెలవు మంజూరు చేస్తానని,జిల్లా అధికారులు తప్పకుండా తన అనుమతి లేకుండా సెలవు పెట్టరాదన్నారు.

# సమాజానికి యువత సేవ ఎంతో ముఖ్యం

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**సిద్దిపేట జిల్లా, జూన్ 16 (సిరి న్యూస్) :** సమాజానికి, సంఘానికి సేవ చేసేందుకు యువత ఎప్పుడు ముందుండాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. పద్మశాలి సమాజం ఎన్నికల్లో విజయం సాధించిన గుండు రవితేజను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముప్పై ఏడవ వార్డ్ కౌన్సిలర్ సాకి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా ఇందిరమ్మ ఇల్లు పేదలకు ఇవ్వాలి

**నారాయణఖేడ్ జూన్ 16 (సిరి న్యూస్) :** ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను షరతులు లేకుండా నిర్మించే విధంగా పథకాన్ని అమలు చేయాలని కోరుతూ సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ డిప్యూటీ తాసిల్దార్ రాజు పటేల్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రజా సంఘాల నాయకులు రమేష్, కొటారి నర్సింలు మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలను స్థలంలో నిమిత్తం లేకుండా కట్టుకున్న ప్రతి ఒక్కరికి నిర్ణీత స్థలం నిబంధన లేకుండా అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం అనేక నిబంధనలు విధించడంతో గృహాలను నిర్మించుకోలేకపోతున్నారని అందువల్ల నిబంధనలు తొలగించాలని వారు కోరారు వారి వెంట రఘు తదితరులు ఉన్నారు.




# కేటీఆర్‌కు మద్దతుగా హైదరాబాద్ తరలివెళ్ళిన బీఆర్ఎస్ నాయకులు

**నారాయణఖేడ్ జూన్ 16 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ నుండి కేటీఆర్ కు మద్దతుగా పలువురు బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లారు.అక్రమ ఫార్ములా ఈ కేసులో సోమవారం విచారణకు హాజరవుతున్న మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారికి మద్దతుగా స్వచ్ఛందంగా నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి కేటీఆర్ కి మద్దతుగా బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు బాదర్ గామ నగేష్, నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్,నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ, నారాయణఖేడ్ మున్సిపాలిటీ నాయకులు అబ్బు పటేల్, సత్యనారాయణ,శ్రీకాంత్ తదితరులు హైదరాబాద్ వెళ్లారు.





**తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేటలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కొరకు రూపొందించిన దరఖాస్తుల ఆహ్వాన గోడపత్రిక ను సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సమన్వయ అధికారి(DCO) నర్సింహా చారి, కళాశాల ప్రిన్సిపాల్ డా. సునీత మరియు సూపరిండెంట్ తదితరులు పాల్గొన్నారు.**

# అరుణాచలానికి సూపర్ లగ్జరీ బస్సులు ప్రారంభించిన ఆర్టీసీ డీఎం మల్లేశయ్య

**నారాయణఖేడ్ జూన్ 16 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో నుండి అరుణాచలం కు సూపర్ లగ్జరీ బస్సు దర్శనానికి బయలుదేరే ముందు ప్రయాణికులతో టూర్ ప్యాకేజీ గురించి వివరించారు. అరుణాచలం సూపర్ లగ్జరీ బస్సు దైవ దర్శనానికి బయలుదేరడం జరిగినది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మల్లేశం జెండా ఊపి ప్రారంభించారు. కాణిపాకం, వేలూరు, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం తిరుగు ప్రయాణంలో జోగులాంబ తల్లి శక్తిపీఠం దర్శించుకొని . 18 వ తారీకు నైట్ వరకు తిరిగి నారాయణఖేడ్ కు చేరుకోవడం జరుగుతుంది. డిపో మేనేజర్ మరియు మార్కెటింగ్ సెల్ ఇన్చార్జ్ పాండు తెలిపారు. ప్రతినెల టూర్ ప్యాకేజీ ఉంటుందని వారు తెలిపారు. బీరయ్య బి ఎస్ రెడ్డి. ప్రయాణికులు తదితరులు బయలుదేరి వెళ్లారు.






# పిల్లల ఆరోగ్యంపై తల్లులు జాగ్రత్త వహించాలి

- **బీఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ వినోద్ గౌడ్**

**సిద్దిపేట జిల్లా, జూన్ 16 (సిరి న్యూస్) :** పిల్లల ఆరోగ్యం పై తల్లులు అప్రమత్తంగా వ్యవహరించి,ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సిద్దిపేట పట్టణ బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ కోరారు. సోమవారం ఐదవ వార్డ్ లో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకి, అలాగే ఎవరికైతే డైహెరియ ఉన్న పిల్లలకు ఓ ఆర్ ఎస్, జింక్ ట్యాబ్లెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల తల్లులు చాలా జాగ్రత్తగా ఉండాలని, సమయం తప్పకుండా వ్యాక్సిన్ లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం షాహిన్ సుల్తానా, ఆషా వర్కర్ లక్ష్మి పలువురు పాల్గొన్నారు.

# పనులను సత్వరమే పరిష్కరించాలి

- **మున్సిపల్ చైర్మన్ కొడవేరుగు మంజుల రాజనర్సు**



**సిద్దిపేట జిల్లా, జూన్ 16 (సిరి న్యూస్) :** ప్రజలకు ఇబ్బంది కలగకుండా, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ కడవెరుగు మంజుల రాజన ర్సు కోరారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా సిద్దిపేట పట్టణ ప్రజలందరికీ మంచినీటిని అందించడమే లక్ష్యంగా జిల్లా కేంద్రం లోని మైత్రివనంలో ఎస్ ఆర్ నగర్, నందన వనం కాలనీలో సుమారు రూ. ఎనబై ఏడు కోట్లతో ప్రారంభించనటువంటి మంచినీటి పైప్ లైన్ పనులనకు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు తో కలిసి మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డి.ఈ మహేష్,మున్సిపల్ ఏ.ఈ.పృథ్వి,తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సిద్దిపేట జిల్లా, జూన్ 16 (సిరి న్యూస్) :** ముప్పై ఏడు సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఆత్మీయ పులకరింపుతో అపూర్వంగా కలిశారు. జిల్లాలోని మద్దూరు మండల కేంద్రం ఉన్నత పాఠశాలలో 1987-88 పదో తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు కలిసి చదివుకున్న దాదాపు విద్యార్థులు ముప్పై ఏడు సంవత్సరాల తర్వాత ఒక చోట కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్చిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వల్లవరం హనుమంత రెడ్డి, ఉడుముల బాల్ రెడ్డి, కవ్వం నారాయణ రెడ్డి, సుధాకర్ ముస్తాక్ అహ్మద్, వెంకట రెడ్డి, జనార్దన్ రెడ్డి, రామ్మూర్తి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఉప్పల భాస్కర్, ఐలయ్య, పంజాల మల్లేశ్ గౌడ్, సత్తయ్య, అనిల్ రెడ్డి, యాద లక్ష్మి, ఎల్లమ్మ, రాజ్య లక్ష్మి, జీనత్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



# అతిత్వరలో ప్రభుత్వ జూనియర్ డ్రిగీ కళాశాల అదనపు తరగతి గదుల ప్రారంభం





**పటాన్ చెరువు, జూన్ 16 (సిరి న్యూస్) :** పటాన్ చెరువు నియోజకవర్గ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దడంలో భాగంగా.. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులు పూర్తయ్యాయని.. అతి త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల పటాన్ చెరువు కు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన తోషిబా కంపెనీ సహకారంతో 14 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో భవనం నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేశామని ఆయన తెలిపారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకీ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా



అదనపు తరగతి గదులు నిర్మించాలన్న లక్ష్యంతో.. గత సంవత్సరం గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ప్రతి తరగతి గదికి ఫర్నిచర్ అందించనున్నట్లు తెలిపారు. అతి త్వరలో వీటిని ప్రారంభించి.. విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఇటీవల మంజూరైన పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని కొన్ని గదులను కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. తోషిబా పరిశ్రమ సహకారంతో 14 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూమిని సైతం కేటాయించడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోనూ కోటి రూపాయలతో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ పోస్టర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 16 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా ఐసీసీ సమావేశ మందిరంలో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సా.ప్రా.సంస్థ), హైదరాబాద్ వారు హకీంపేట, ఆర్.ఎస్.ఎస్, కరీంనగర్, ఆర్.ఎస్.ఎస్ మరియు ఆదిలాబాద్లో ఉన్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్లో 4వ తరగతిలో ప్రవేశాల కొరకు బాలబాలికల ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. హకీంపేట: బాలురకు 20, బాలికలకు 20, కరీంనగర్: బాలురకు 20, బాలికలకు 20, ఆదిలాబాద్: బాలురకు 20, బాలికలకు 20 ,మొత్తం సీట్లు 120 అందుబాటులో ఉన్నట్లు తెలిపారు . మండల స్థాయి ఎంపికలు 16 జూన్ నుండి 19 జూన్ 2025 వరకు ఎంపికల షెడ్యూల్ జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఎంపికలు ఈ నెల 25 , 26 తేదీలలో ఉదయం 9:00 గంటలకు డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం సంగారెడ్డిలో ప్రారంభం అవుతాయని తెలిపారు. అర్హతలు-4వ తరగతి ప్రవేశానికి 01 సెప్టెంబర్ 2016 నుండి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులు, రాష్ట్ర స్థాయి ఎంపికలు జిల్లాలో ఎంపికైన 20 బాలురు, 20 బాలికలు హకీంపేటలో జరిగే రాష్ట్ర స్థాయి ఎంపికల్లో 3, 4, జూలై 2025న పాల్గొంటారు. వెంట తీసుకురావలసిన పత్రాలు, పుట్టిన తేది మరియు చదువుతున్న పాఠశాల నుండి సర్టిఫికెట్, 4వ తరగతి బోనఫైడ్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజు 5 ఫొటోలు, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, కమ్యూనిటీ సర్టిఫికెట్, ఎంపిక విధానం వైద్య పరీక్షలు అనంతరం, క్రింది 9 శారీరక సామర్థ్య పరీక్షలలో విద్యార్థులను ఎంపిక చేస్తారు, ఎత్తు, బరువు 30 మీ. ఫ్లయింగ్ స్టార్ట్ పరుగులు, స్టాండింగ్ బ్రాడ్ జంప్ 800 మీటర్ల పరుగు, మెడిసిన్ బాల్ త్రో వర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 6x10 మీటర్ల షటిల్ రన్. ఆన్లైన్ రిజిస్ట్రేషన్: 07 జూన్ 2025 నుండి ఆన్లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుంది. విద్యార్థులు తమ మొబైల్ ద్వారా tgss.telangana.gov.in వెబ్సైట్లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు . ఇతర సమాచారం కొరకు జిల్లా యువజన మరియు క్రీడా



▪ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

శాఖ కార్యాలయం, సంగారెడ్డి , ఫోన్ నెం.: 7981798957 ను సంప్రదించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఖాసిం బేగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి



▪ మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి

▪ కౌడిపల్లి, తునికి, మహమ్మద్ నగర్ రైతు వేదికల్లో రైతు నేస్తం వీసీ

**కౌడిపల్లి, జూన్ 16 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా కార్య క్రమాన్ని ఈరోజు రైతు ఖాతాలో జమ చేయడం నిజంగా హర్శించ దగ్గ విషయమని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుమల సువాసిని రెడ్డి అన్నారు. సోమవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కౌడిపల్లి మండల పరిధి తునికి, మహమ్మద్ నగర్ గ్రామాలలోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి తునికి రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం సుహాసిని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందని అందులోనే భాగంగా నేడు రైతు భరోసా ముఖ్యమంత్రి విడుదల చేయడం జరిగిందన్నారు. రైతుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని రైతులకు ప్రయోజన కార్యక్రమాలు చేపడుతుంది ప్రభుత్వమని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ డి ఏ పుణ్యవతి ,ఎంపీడీవో శ్రీనివాస్ ఏవో స్వప్న జాదవ్, పి ఎస్ సి ఎస్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం విజయవంతం



**కుల్చారం, జూన్ 17 (సిరి న్యూస్) :** రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా సోమవారం మండల కేంద్రం కొల్చారం రైతువేదికతో పాటు రంగంపేట ,పోతంశెట్టిపల్లి రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ సెంటర్ సెంటర్లో కాంగ్రెస్ నాయకులు ,రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హైదరాబాద్ రాజేంద్రనగర్ వావ్యసాయ యూనివర్సిటీ నుంచి రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రైతాంగానికి వానకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయడం హర్షనీయమని అన్నారు.

# భవిష్యవాణి చెప్పిన జోగిని స్వరూప

▪ దుర్గభవాని ఉత్సవాల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి రాజి రెడ్డి



**చేగుంట, జూన్ 15 (సిరి న్యూస్) :** మృగశిర కార్తెలు పురస్కరించుకొని చేగుంట మండల పరిధిలోని చందాయ్ పేట గ్రామంలో వెలిసిన దుర్గ భవాని ఉత్సవాలు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం లింగమయ్య దగ్గర చాకలి పోతరాజు, గావు పట్టడం., అనంతరం దుర్గామాత ఆలయం వద్ద జోగిని స్వరూప భవిష్యవాణి, మాలపూత రాజు ద్వారా గావు రంగప్రవేశం, పొలిమేర చుట్టూ సరువు గంప,తీయడం జరిగింది, అనంతరం ఆలయం వద్ద కొండూరు విజయ కుమార్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు,ఉదయం నుండి శ్రీ రేణుక దుర్గమ్మ అమ్మవారికి అత్యంత సుందరంగా వివిధ పుష్పాలతో, అలంకరణ, విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు జరిగాయని తెలిపారు. అనంతరం అమ్మ వారిని సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల రాజి రెడ్డి, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, వీరిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది ,ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరిస్తాం

▪ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు



**మెదక్, జూన్ 16 (సిరిన్యూస్) :** చట్ట ప్రకారం ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాసరావు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లాలోని పలువురు బాధిత ప్రజల నుండి 18 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరిస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సలహాలు సూచనలు అందించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎవస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.

# హెల్త్ కార్డులు, ఇవ్వడం హర్షనీయం



▪ రైతు నేస్తం ప్రోగ్రాంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య

**చేగుంట జూన్ 16 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా, చేగుంట మండల కేంద్రంలోని రైతు వేదిక లో నిర్వహించినటువంటి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం హెల్త్ కార్డులు, ఇవ్వడం హర్షనీయమని భూసార పరీక్షలు నిర్వహించి,ఏ భూమిలో ఏ పంట వేస్తే మొలకెత్తుతాయో, వ్యవసాయ శాఖ, అధికారులు వచ్చే సర్వే చేయించి,రైతులకు సమాచారం అందించాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు మాధవి, కళ్యాణి, భూపాల్, రేణుక, మరియు చేగుంట బిజెపి మండల అధ్యక్షులు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు, కుమ్మరి నర్సింలు, రమేష్, మేకల రమేష్, చింతాల భూపాల్, చంద్రశేఖర్ గౌడ్, హరి శంకర్, బక్క సాయి బాబా, సోమ సురేష్, రతన్, బిక్షపతి, బాహుబలి నాగరాజు, ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ రైతులు పాల్గొన్నారు.

# సామూహిక అక్షరాభ్యాసం, అంగన్‌వాడీ మేళా

**శివంపేట్ జూన్ 16 ( సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలో సోమవారం ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాల్లో భాగంగా సామూహిక అక్షరాభ్యాసము,వెల్కండేలను ఘనంగా నిర్వహించడం జరిగింది. సామూహిక అక్షరాభ్యాసంలో భాగంగా పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. వెల్కమ్ డే లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల కృత్యాలతో పాఠశాల వైపు ఆకర్షితులను చేయడం కోసం సిడిపిఓ ఆదేశాల మేరకు అంగన్వాడి మేళ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోష, మనోరాబాద్ సూపర్వైజర్ మెహతా, మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడి టీచర్లు ఆయాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



- పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు

**శివంపేట్ జూన్ 16 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కొత్తపేట రూప్ల తండాలో సోమవారం నాడుశివంపెట్ మండల సీనియర్ నాయకులు పులిమామిపు లిమామిడి నవీన్ గుప్తా,ఆధ్వర్యములో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్ల కోసం ఎదురు చూడవద్దని ఉద్దేశంతో పేదవాడు సొంతింటి కలను సాకారం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంపికైన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని వారు వివరించారు.లబ్ధిదారులు సకాలంలో సద్విని యోగం చేసుకోవాలని వారు అన్నారు.గత పది సంవత్సరాలు బి ఆర్ఎస్ భుత్వం చేయలేని సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని వారు వివరించారు.అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వారు అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ నాయని వేణుగోపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ కాంతారావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు,కమలా పుల్ సింగ్,మండల పార్టీ నాయకులు వారాల గణేష్,రాఘవరెడ్డి,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్,పార్టీ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్,నాయకులు ,దుర్గ నాయక్,వంజరి గౌరీ శంకర్,ఇసు గారి అరుణ్,ఈసారపు రాజు గౌడ్,నారాయణ,కొత్తపేట శివరామ గౌడ్,లస్కరి ఆంజనేయులు,సోను,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు




**అల్లాదుర్గం, జూన్ 16 (సిరి న్యూస్) :** రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలు పోతున్నాయని, మరికొంతమంది క్షతగాత్రులు అవుతున్నారని దీనిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అల్లాదుర్గం 161 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని దీనిపై ప్రణాళిక బద్ధంగా నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలనీ సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలు, దొంగతనాలు నియంత్రించాలని, పోలీసులకు సూచనలు చేశారు. గ్రామాల్లో ప్రత్యేక నిగా ఉంచాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు వారిపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.. న్యాయం కోసం పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తగిన న్యాయం చేయాలని తెలిపారు.. ప్రమాదాలు జరిగే స్పాట్లను గుర్తించి ప్రమాదాలు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువ జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించాలని కోరారు. సిఐ రేణుక రెడ్డి, ఎస్సై శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు



- 85 దరఖాస్తులు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ కలెక్టరేట్, జూన్ 16 (సిరి న్యూస్) :** ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ డి ఓ శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 85 దరఖాస్తులు రాగా ఇందులో భూ సమస్యలు -36, పింఛన్లు -02, ఇందిరమ్మ ఇండ్లు -17, ఇతర సమస్యలపై -30, వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్

# ద్వారా సమస్యల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ కలెక్టరేట్, జూన్ 16 (సిరి న్యూస్) :** మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్' కార్యక్రమంతో గిరిజనుల సమస్యలు పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో 'పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్' కార్యక్రమంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 'పీఎం ధర్తీ అభ జన్ భగీధారి అభయాన్' కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలోని 10 మండలాల్లో గల 15 గిరిజన గ్రామ పంచాయతీలలో 17 హ్యాబిటేషన్లలో గిరిజనుల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, కుల సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డ్, ఆయుష్మాన్ భవ, ఇన్సూరెన్స్ కవరేజ్, వృద్ధప్య, వితంతు పెన్షన్ మొదలగునవి లేని వారికి సమకూర్చేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ, జిల్లా పరిషత్ సంబంధిత అధికారుల సమావేశాలలో చర్చించుకొని ప్రణాళికలు ద్వారా ముందుకు పోవాలన్నారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల

# విద్యార్థుల ఉత్తమ ప్రతిభ





**అల్లాదుర్గం, జూన్ 16 (సిరి న్యూస్) :** ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫలితాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సోమవారం ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల చేసిన సప్లమెంటరీ పరీక్షల్లో ఇంప్లిమెంట్ రాసిన ప్రథమ సంవత్సర విద్యార్థులు వి చందన ఎంపీసీ.443\470, ఎండి రంష 435/470, ఏ పూజిత 432/470 , బైపిసిలో పల్లవి 410/440, కంచరి సాహితి 409/440, ఎన్ సౌమ్య 409/440 కళాశాల టాప్ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఉత్తమ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.





# సమయానికి బస్సు రాదాయే

- సమయ పాలన పాటించడంలో ఆర్టీసీ అధికారులు విఫలం
- ప్రయాణికులకు" తప్పని నిరీక్షణ
- వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం లేదు



**నర్సాపూర్ మే 16 (సిరి న్యూస్) :** నర్సాపూర్ ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేసినందుకు నియోజకవర్గం ఉన్న గ్రామాల ప్రజలకు ప్రయాణాల కష్టం ఉండది అనుకున్నారు కానీ రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ డిపో మేనేజర్ లేకపోవడం బస్సుల సంఖ్య తక్కువగా ఉండడం తో నియోజకవర్గ ప్రజలు విద్యార్థులు ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు నర్సాపూర్ కి వివిధ గ్రామాల నుండి ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో వస్తుంటారు పట్టణం నుండి ఉద్యోగాల నిమిత్తం హైదరాబాద్ రోజువారి వేల మంది బస్సుల ద్వారా ప్రయాణం చేస్తారు సమయానికి బస్సులు నడపడంలో అధికారులు చొరవ తీసుకోవడం లేదని వాదన వినిపిస్తుంది, మరియు వాహనాలు నిలుపుటకు సరిపడ పార్కింగ్ సదుపాయం లేదని బస్టాండ్ ముందు ఉన్న ఖాళీ స్థలం నిరుపయోగంగా ఉండడం అ స్థలమును పార్కింగ్ కేటాయించాలని వాహనదారులు కోరుకుంటున్నారు. జక్కపల్లి మోడల్ స్కూల్ కు బస్సులు లేకపోవడంతో బస్టాండ్ లో ఉన్న కంట్రోలర్ అధికారులను విద్యార్థులు మరియు తల్లిదండ్రులు బస్సులు ఇంకా రాలేదు అని అడగగా బస్సులు లేవు అని సమాధానం చెప్పడంతో విద్యార్థులు బస్టాండ్ ముందు జాతీయ రహదారి పై బైఠాయించి బస్సులు నడపాలని రాస్తారోకో చేశారు. సమయానికి బస్సులు లేక విద్యార్థులు గంటల తరబడి బస్టాండ్ లో ఉంటే పాఠశాలలకు ,కళాశాలలకు ఎప్పుడు వెళతారు ఎప్పుడు చదువుకుంటారు? సమయానికి బస్సులు నడపాలని అన్నారు కొద్దిసేపు పోలీసులతో వాగ్వాదం చేశారు రాస్తారోక తో ఒక గంట సేపు వాహనాలు ఆగిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది వెంటనే పోలీసులు జోక్యం చేసుకొని అధికారులతో మాట్లాడి బస్సులు వేయిస్తామని విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు చెప్పడంతో విద్యార్థులు రాస్తారోకోను విరమించి వెళ్లిపోయారు, పోలీసులు వెంటనే ట్రాఫిక్ నియంత్రణ చేశారు



# పాశం మైలారంలో రచ్చబండ

- మాకీ నాంపే ఏక్ పెడ్



**పటాన్ చెరువు జూన్ 16 (సిరి న్యూస్) :** పటాన్ చెరువు మండల పరిధిలో ని పాశం మైలారం లో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వీరేశం పట్టణ అధ్యక్షులు మల్లేశం అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం మాకినాంపే ఏక్ పేడు కార్యక్రమం నిర్వహించారు. అందులోనే భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో, మల్లికార్జున దేవాలయం వద్ద మొక్కలు నాటడం చేపట్టారు. అనంతరం డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా అక్కడున్న పెద్ద మనుషులకు కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వస్తున్న రేషన్ బియ్యం గురించి హెల్త్ కార్డుల గురించి సంగారెడ్డి జిల్లా బి జె పి అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి. వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవేందర్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు కావలి వీరేశం, జిల్లా నాయకులు అల్లం రాజారెడ్డి, జి రమేష్ యాదవ్, పటాన్ చెరువు మండల ఉపాధ్యక్షుడు, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు కూతురు రవీందర్, మండల ఉపాధ్యక్షులు మల్లేశం నాగరాజు, వేణుగోపాల్, మల్లేష్, పాశంమైలారం గ్రామ అధ్యక్షులు ఎల్ శ్రీకాంత్ రెడ్డి, సురేష్ , ఎం రమేష్, టి.ప్రవీణ్, సాయిబాబా, కే బిక్షపతి, టి శ్రీకాంత్, వీరన్న చారి, వెంకటేష్ చారి, కె శ్రీనివాస్, టీ జాంగిర్ గౌడ్ , కే శ్రీనివాస్, కే సాయికుమార్, వై కృష్ణ, సిహెచ్ లింగం, సిహెచ్ వెంకటేష్, కే నగేష్, తదితరులు పాల్గొన్నారు..



# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

**పెద్దశంకరంపేట, జూన్ 16 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్ శ్రీనివాసరావు ఈరోజు పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ కు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా ఎస్పీ పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతంగా పూర్తి చేయాలని ఆదేశం జారీ చేశారు. రోడ్ యాక్సిడెంట్లు నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మోటార్ వెహికల్ యాక్ట్ ఉల్లంఘనలను ప్రతిరోజు నమోదు చేయాలని చెప్పారు. దొంగతనాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయమని సూచించారు. పోలీస్ స్టేషన్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సి ఐ రేణుకా రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఆలయ ప్రాంగణంలో మట్టి నిల్వలు

- సుమారు నాలుగు ఎకరాల్లో మట్టి దిబ్బలు



**అమీన్ పూర్ జూన్ 16 (సిరిన్యూస్) :** అమీన్పూర్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ భూముల్లో కొన్ని రోజులుగా మట్టి దండ జోరుగా సాగుతుంది, పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున భవన నిర్మాణం పనులు జరుగుతుండడంతో లక్షల్లో మట్టి వ్యాపారం కొనసాగుతుంది, కొందరు వ్యాపారులు ఇతర ప్రాంతాల నుండి మట్టి మొరం తెచ్చి ఇక్కడ భూముల్లో నిలువ చేసుకుంటున్నారు, నిర్మాణ సంస్థలకు ఎవరికి అవసరం ఉన్న ఇక్కడ ఉన్న నిల్వ కేంద్రం నుండి సరఫరా చేస్తు వ్యాపారం కొనసాగిస్తున్నారు, ఆలయ భూముల్లో ఇలాంటి దందలు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు, ఈ మట్టి టిప్పర్ల అతివేగంతో నిన్ననే నిండు ఒక ప్రాణాన్ని బలి తీసుకుంది, ఆలయానికి వచ్చే భక్తులకు తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి, సంబంధిత అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకుని ఈ అక్రమ మట్టి వ్యాపారాన్ని అదుపు చేయాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్

- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినయ్



**వట్ పల్లి జూన్ 16 (సిరిన్యూస్) :** రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపట్ల వినయ్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రైతులతో కలిసి ఈయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కాచూర్ రావు, మండల అధ్యక్షుడు వెంకట్రావు, ఎన్ ఎస్ యు ఐ ఆందోల్ నియోజకవర్గ అధ్యక్షులు ఖాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగారెడ్డి, గోపాల్ రెడ్డి, దిగంబర్ రావు, శ్రీకాంత్ రెడ్డి, పెద్దన్న, హర్షవర్ధన్ రెడ్డి, నాగరాజ్, అభిబ్, నాగయ్య, పాపయ్య, వినోద్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



- ప్రజావాణికి 63 ఫిర్యాదులు
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 16 (సిరి న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులకు సూచించారు. ఐ సి సి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 63 ఫిర్యాదులు అందాయని కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ 15, పౌరా సరఫరాల శాఖ 2, మార్క్ ఫెడ్ 1, సర్వే ల్యాండ్ 9, పంచాయతీ రాజ్ & పి.టి. విభాగం 4, పంచాయతీ రాజ్ 2, డి ఆర్ డి ఓ 4, మున్సిపల్ 9, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 10, విద్యాశాఖ 2 జిల్లా యువజన సంక్షేమ శాఖ 1, వ్యవసాయ శాఖ 4, ఉన్నాయన్నారు. మొత్తం 63 అందాయని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అదనపు కలెక్టర్ మాధురి డి ఆర్ ఓ పద్మజ రాణి ఆర్ డి ఓ లు ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి లో అందిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్తి తగాదాలతో భార్యపై హత్యాయత్నం

- ఇంటిని తన పేరుపై రాయడం లేదని దాడి
- విచక్షణా రహితం కోల్పోయి ప్రవర్తించిన భర్త, కుమారుడు, మరిది
- యాక్సిడెంట్‌గా చిత్రీకరించి ఆసుపత్రిలో చేర్పించిన వైనం
- చికిత్స పొందుతూ శనివారం అబాదేవి మృతి



అమీన్ పూర్ జూన్ 16 (సిరిన్యూస్) : పాట్నా లో ఉన్న రెండు గదుల ఇంటిని తన పేరుపై చేయడం లేదని భర్త, కొడుకు, సోదరునితో కలిసి భార్యపై కర్రలతో దాడి చేసి గాయాల పాలైన భార్యను యాక్సిడెంట్ డ్రామాతో ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అబాదేవి మృతి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా కు చెందిన ఉమేష్ కుమార్ సింగ్, భార్య అబాదేవి , కుటుంబ సభ్యులతో కలిసి బతుకుదెరువు కోసం 2006 లో వచ్చి అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్ గూడా లో నివాసం అంటూ స్థానికంగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే 2024 లో ఉమేష్ తల్లి కళావతి దేవి అనారోగ్యంగా ఉన్న సమయంలో ఆమెకు అబాదేవి సేవలు చేయడంతో కళావతి దేవి పాట్నాలో తన పేరు పై ఉన్న రెండు గదుల ఇంటిని అబాదేవి పేరు పై చేసింది, దీంతో అప్పటి నుండి ఉమేష్ తన భార్యను ఆ రెండు గదుల ఇంటిని తన పేరు పైకి మార్చాలని గొడవ పడేవాడు. అయితే అబాదేవి వారం క్రితం సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది, మహిళా పోలీస్ స్టేషన్ లో భార్య,భర్తల ఇద్దరికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆబాదేవి 14 వ తేదీన తను స్వగ్రామం బీహార్ కు వెళ్తానని చెప్పింది. ఆస్తి చేతుల నుండి జారిపోతుందని పన్నాగం పన్నిన భర్త ఉమేష్ కుమార్, కొడుకు అంకిత్, మరిది రమేష్ కుమార్ సింగ్ లు కలిసి కర్రలతో విచక్షణ రహితంగా అబాదేవి పై దాడికి పాల్పడ్డారు. దాడిలో తీవ్రంగా గాయపడిన అబాదేవి ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, ఆక్సిడెంట్ జరిగిందని అబద్ధం చెప్పి ఆసుపత్రిలో చేర్పి, అక్కడి నుండి పారిపోయారు. చికిత్స పొందుతూ అబాదేవి శనివారం రాత్రి మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. మృతికి కారణమైన భర్త,కుమారుడు,మరిది ముగ్గురి పై హత్య కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం



సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 16 (సిరి న్యూస్) : ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సంగారెడ్డి జిల్లాకు చెందిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రాజనర్సింహను, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన తోపాజి అనంత కిషన్ సోమవారం నాడు హైదరాబాదులో కలిశారు. శాలువా కప్పి సత్కరించారు. తనకు పిసిసి పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో కూడా పార్టీ పటిష్టతకు కృషి చేశానని, ఈసారి కూడా పార్టీ నిర్ణయం మేరకు నడుచుకుంటానని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్తామని చెప్పారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ని కూడా

- అనంత కిషన్
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసిన అనంత కిషన్

తోపాజి అనంత కిషన్ కలిశారు. వారికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా అనంత కిషన్ ను వారంతా అభినందించారు. పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పార్టీని బలోపేతం చేసేందుకు పాటు పడాలని సూచించారు. అనంత కిషన్ వెంట సుధాకర్, గంగేరి శ్రీహరిలు ఉన్నారు.

# దేవాలయ ఆవరణలో అక్రమ మట్టి వ్యాపారం ఆపాలి

- ప్రజావాణిలో ఫిర్యాదు



అమీన్ పూర్, జూన్ 16 (సిరిన్యూస్) : అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న మట్టి వ్యాపారాన్ని అరికట్టాలని ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ గౌడ్ కమిటీ సభ్యులతో కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు, ఫిర్యాదు మేరకు స్పందించిన కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా రెవెన్యూ అధికారి రవీందర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ వెంకటేశం కు ఆదేశాలు జారీ చేశారు, ప్రాంగణంలో నిల్వ ఉంచిన అక్రమ మట్టిని నిలువలను వెంటనే తరలించి, మట్టి వ్యాపారులపై కేసులు నమోదు చేయాలని, ప్రాంగణ స్థలాన్ని ఖాళీ చేయించి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు, ఫిర్యాదుకు వెంటనే స్పందించిన కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా రెవిన్యూ అధికారి రవీందర్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ వెంకటేశం కు ఆలయ కమిటీ తరఫున చైర్మన్ భైంసా సుధాకర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతుల సమస్యలు పరిష్కరించుకోవడమే భూభారతి

- ఉప తహసీల్దార్ మధుకర్ రెడ్డి




ఆందోల్, జూన్ 16 (సిరి న్యూస్): ఆందోల్ మండలం ఆందోల్ గ్రామంలో ఉప తాసిల్దార్ మధుకర్ రెడ్డి భూ భారతి రెవెన్యు సదస్సులో భాగంగా రైతుల వద్ద నుండి దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా కూడా రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు తీసుకొని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూభారతి ద్వారా రైతులకు ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా ఈ చట్టం పనిచేస్తుంది అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు ఏవైనా పొరపాట్లు ఉంటే సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పొందు,మాజీ కౌన్సిలర్ తిరుమల హరికృష్ణ మాజీ కౌన్సిలర్ రవి శేఖర్ రెడ్డి,గౌడ్, కిష్టయ్య ,మల్లేశం, సత్య బాబు,గ్రామ పెద్దలు, రైతులు కుమ్మరి రాములు, పెండ అరవింద్, నాదులపురం పాపయ్య, కొన్యాల నర్సింలు, కుమ్మరి మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలి



సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) : సంగారెడ్డిలో ఎమ్మార్వో జయరాంకు వినతి పత్రం ఇచ్చిన హరిప్రసాద్ ముదిరాజ్ పస్కే కృష్ణ, హెచ్ఎం ఆర్ ఫౌండేషన్ సభ్యులు. సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలో హెచ్ఎండిఏ లేఅవుట్ భూములు కోల్పోయిన దళిత రైతులకు వెంటనే నష్టపరిహారం ఇచ్చి తగిన న్యాయం చేయాలని తాసిల్దార్ జయరాంకు వినతిపత్రం అందజేసిన రైతులు. ఈ కార్యక్రమంలో హరి ప్రసాద్, ముదిరాజ్ పస్కే, కృష్ణ, మరియు దళిత రైతులు హెచ్ఎంఆర్ సభ్యులు పాల్గొన్నారు.

# ఐఐటీ హైదరాబాద్‌లో ప్రపంచ యువ శాస్త్రవేత్తల సమావేశం



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 16 (సిరి న్యూస్) :** 60 దేశాల నుండి 200 మందికి పైగా యువ శాస్త్రవేత్తల ప్రతినిధుల వారం రోజుల సమావేశం విజయవంతంగా ముగిసింది, కలిసి పనిచేయడం ద్వారా మానవాళి ఎదుర్కొంటున్న ప్రపంచ సవాళ్లను నిబద్ధతతో పరిష్కరించుకుంటామని హామీ ఇచ్చింది. చివరి రోజున, ఆసియాపసిఫిక్ ప్రాంతం నుండి పన్నెండు జాతీయ యువ అకాడమీల నాయకత్వం ప్రాంతీయ సమన్వయాన్ని బలోపేతం చేయడం, ఉత్తమ పద్ధతులను మార్పిడి చేసుకోవడం, సైన్స్ దౌత్యాన్ని ముందుకు తీసుకెళ్లడం. సామర్థ్య నిర్మాణం మరియు స్థిరమైన అభివృద్ధి లక్ష్యంగా సమావేశమైంది. వరుస చర్చల ద్వారా, ఒక సాధారణ ఏకాభిప్రాయం సాధించబడింది, ఇది ఆసియా-పసిఫిక్ యంగ్ అకాడమీల నెట్‌వర్క్ ప్రారంభంపై హైదరాబాద్ డిక్లరేషన్ మైలురాయిగా నిలిచింది, ఇది కెరీర్ ప్రారంభ మధ్య పరిశోధకులను అనుసంధానించడానికి, బలోపేతం చేయడానికి మరియు మార్గదర్శకత్వం చేయడానికి ప్రాంతీయ సహకార వేదికగా ఉపయోగపడుతుంది. ఇండియన్ నేషనల్ యంగ్ అకాడమీ ఆఫ్ సైన్స్ నాయకత్వంలో, ఈ క్రింది అకాడమీలు ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని యువ శాస్త్రీయ అకాడమీల యొక్క మొట్టమొదటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి జాతీయ మద్దతును అందించాయి.

# బైకును ఢీకొన్న టిప్పర్

- యువకుడు మృతి



**అమీన్ పూర్ జూన్16 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు సమీపంలో బైక్ ను వెనకాల నుండి ఢీకొట్టిన టిప్పర్, యువకుడు అక్కడికక్కడే మృతి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సోనురాజ్వార్ (25) గత కొన్ని రోజుల నుండి జిన్నారం మండలం మాదారం గ్రామంలో నివాసమంటూ స్క్రాప్ షాప్ లో ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నారు, ఈ క్రమంలో స్నేహితుని ఫ్యాషన్ బైక్ పై మాదారం నుండి ఇస్నాపూర్ కు వెళ్తుండగ కిష్టారెడ్డిపేట గ్రామ సమీపంలో అతి వేగంగా వచ్చిన టిప్పర్ బైక్ ని ఢీకొట్టి కొద్దిదూరం ఈడ్చికెల్లడంతో సోను రాజ్వార్ టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా హాస్పిటల్ కి తరలించి మృతుని స్నేహితుడు సూరత్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న అమీన్పూర్ పోలీసులు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి




**గుమ్మడిదల రూరల్ జూన్ 16 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులని ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ సంవత్సరం నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఈ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు విద్యాసంస్థల్లో ప్రాథమిక తరగతుల ప్రారంభం నుండి ఉన్నత స్థాయి పాఠశాలలో నమోదు చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు ఇకపై చిన్న పిల్లలు ప్రాథమిక విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యను పొందే అవకాశం కలుగుతుందని ఆశ బావం తల్లిదండ్రుల్లో నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం పల్లెల్లో విద్య విస్తరణకు ఎంతో ఉపయుక్తంగా చిన్నతనంలోనే అదే పాఠశాలలో చేరిన విద్యార్థులు 10 వ తరగతి వరకు కొనసాగడం వల్ల విద్యా వ్యవస్థలో స్థిరత్వం ఏర్పడుతుంది. పిల్లల అభ్యాస పద్ధతులను బట్టి వారి బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉపాధ్యాయులకు ఉంటుంది అన్నారు. తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ఇది మా పిల్లల భవిష్యత్‌కు శుభ ప్రారంభం. ఇక్కడే మొదటి తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకోవచ్చు అంటే ఎంతో భద్రతతో కూడిన విషయం అని తెలిపారు

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- ఎస్‌హెచ్‌వోలకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 16 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓపిగకగా విని, వారి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాది సమస్య తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని, సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, పోలీసు శాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా ఎస్పీ సూచించారు.

# ఎన్‌వీ హనుమంత్ రెడ్డికి సన్మానం



**గుమ్మడిదల రూరల్ జూన్ 16 (సిరి న్యూస్) :** వాలీబాల్ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఎన్ వి హనుమంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనందునా హైదరాబాద్లోని ఆయన నివాసంలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే రవీందర్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వివేకానంద మెమొంటో శాల్వాలతో సన్మానించరు ఈ సందర్భంగా తనతో పాటు కలిసి కూర్చొని మాట్లాడుతూ మెదక్ జిల్లా వాలీబాల్ క్రీడలకు పుట్టినిల్లుని గుర్తు చేశారు రానున్న రోజుల్లో వాలీబాల్ క్రీడాకారులను అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర జాతీయ స్థాయి వరకు రాణించే విధంగా తమ వంతు సహాయాన్ని అందించాలని కోరినట్లు తెలిపారు ఎన్ వి హనుమంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం వాలీబాల్ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు సారధ్యంలో వాలీబాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియాకు ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యాన్నని ఇదంతా రాష్ట్ర అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు ప్రత్యేక చొరవతోనే ఈ స్థాయికి చేరుకున్నట్లు గుర్తు చేశారు రాష్ట్రంలో వాలీబాల్ క్రీడాకారులకు మళ్లీ పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా జిల్లా వాలీబాల్ అసోసియేషన్ల తో పాటు రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కూడా పనిచేస్తుందని తెలిపారు.

## ఎంపీ, ఎమ్మెల్యేను సన్మానించిన తోపాజి అనంత కిషన్



**నారాయణఖేడ్ జూన్ 16 (సిరి న్యూస్):** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తోపాజి అనంత కిషన్, సోమవారం హైదరాబాద్ లో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కాకార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, లను కలిసి సన్మానించారు. తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడమే కాకుండా జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు కృషి చేయడమే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లోను పార్టీ సత్తా చాటే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వారికి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సుధాకర్, గంగిరి శ్రీహరి తదితరులు ఉన్నారు.


# రూ. 11 కోట్లతో నూతన విద్యుత్ స్తంభాలు



- త్వరలో రెండు నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన
- ప్రారంభోత్సవానికి సిద్ధంగా పలు సబ్ స్టేషన్లు
- వర్షాకాలంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువు, జూన్ 16 (సిరిన్యూస్) :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ అందించడంలో భాగంగా నూతన సబ్ స్టేషన్ లతోపాటు.. 11 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ పరిధిలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలోని ప్రతి గ్రామం తో మొదలు డివిజన్ వరకు విద్యుత్ శాఖ అధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి.. విద్యుత్ స్తంభాల పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలతో పాటు తుప్పు పట్టిన స్తంభాల స్థానంలో నూతన స్తంభాలు, వదులుగా ఉన్న వైర్ల స్థానంలో నూతన వైర్లు ఏర్పాటు చేసేందుకు పటాన్ చెరువు డివిజన్ పరిధిలో రెండు కోట్లు, ఇస్నాపూర్, కొల్లూరు సబ్ డివిజన్ పరిధిలో తొమ్మిది కోట్ల రూపాయలతో అంచనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. గత వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించి ప్రజల మన్ననలు పొందడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలోనూ ఇదేవిధంగా పని చేయాలని సూచించారు. త్వరలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీ, బీరంగూడ గోశాల, రామచంద్రపురం మండల పరిషత్ ఆవరణలో 15 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కెవి సబ్స్టేషన్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని సింఫనీ కాలనీ, పోచారం గ్రామ పరిధిలో నూతన సబ్స్టేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని.. త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండడంతో పాటు.. ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పటాన్ చెరువు డిఈ భాస్కర్, ఏడీఈలు తులసి రామ్, సంజీవ్, దుర్గాప్రసాద్, నాగరాజు, మాధవరావు, ఏఈలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్



**గుమ్మడిదల రూరల్ జూన్ 16 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామ రైతు వేదిక లో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లైవ్ ప్రోగ్రామ్ ద్వారా నిర్వహించడం జరిగింది.. ఈ వీడియోకాన్ఫరెన్స్ వ్యవస్థ ద్వారా రైతులకు రైతు నేస్తం కార్యక్రమాలు ప్రసారం వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు సాగులో నూతన యాజమాన్య విధానాలు ఆధునిక సాంకేతికత యాంత్రీకరణపై రైతులకు అవగాహన కల్పించరూ ఈ కార్యక్రమంలో పటాన్చెరు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పటాన్చెరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ మనోహర్ గుమ్మడిదల వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరావ్ పటాన్చెరు వ్యవసాయ అధికారి శివకుమార్ ఏఈఓ ప్రణవి మరియూ పటాన్చెరు వ్యవసాయ డివిజన్ అధికారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ కుట్రలను ఎండగడతాం

- కేటీఆర్‌కు సంఘీభావంగా తెలంగాణ భవన్ చేరుకున్న బీఆర్ఎస్ నేతలు



**గుమ్మడిదల రూరల్ జూన్ 16 (సిరి న్యూస్) :** ఫార్ములా ఈ రేస్ కేసు విచారణలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ను సోమవారం నాడు ఏసీబీ అధికారులు విచారించనున్న నేపథ్యంలో ఆయనకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నేతలు తెలంగాణ భవన్‌కు చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి బాల్ రెడ్డి తెలంగాణ భవన్ వద్ద మీడియాతో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసే విధంగా 420 హామీలు ఫేక్ డిక్లరేషన్లు ఇచ్చిందని అసత్యాలు చెప్పి అధికారాన్ని కాజేసిందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పుడు ఆ మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు బనా యించి వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. అయినా ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని ప్రజల మద్దతుతో పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైందని ప్రజలు నిజమైన నాయకత్వాన్ని గుర్తించారని అన్నారు ఆకుల సత్యనారాయణ వాసుదేవ రెడ్డి సూర్యనారాయణ ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# రైతు నేస్తం కార్యక్రమం 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్

**ఆందోల్ జూన్ 16 (సిరి న్యూస్) :** అందోల్ మండల్ సంగుపేట గ్రామంలో రైతువేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ లను అనుసంధానము ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ప్రతి మంగళవారం రోజున రైతు నేస్తం ప్రోగ్రాం వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని శాస్త్రవేత్తల సలహాలతో రైతులు మరింత దిగుబడి సాధించవచ్చని, అలాగే యువ రైతులు ముందుకు ముందుకు వచ్చి వ్యవసాయాన్ని ఇంకా ముందుకు సాగించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్ కుమార్, ఎంపీఈవో సోమ నారాయణ , మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్ మోహన్ రెడ్డి , ఆత్మ కమిటీ డైరెక్టర్లు చిట్యాల మధు, తుడుం యాదయ్య,పంచాయతీ సెక్రెటరీ, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీకాంత్, ఏటీఎం రాజేశ్వర్ గౌడ్, రైతులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంకు ప్రాధాన్యతనిస్తూ

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 16 (సిరి న్యూస్) :** కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భముగా కొండాపూర్ మండలంలో ఇటీవల నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుల సందర్భంగా రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సమీక్షించారు. భూభారతి అవగాహన సదస్సుల సందర్భంగా రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల ను, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించిన భూ సమస్యలు వివరాలు జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులకు భూభారతి చట్టం 2025 కు ప్రాధాన్యతనిస్తూ, వారి భూమి సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.